# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ సోమవారం, 20 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 166 పేజీలు 08 వెల : 6/-


## రాజధానిలో కొత్త ఐటీ పార్క్

- రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు
- క్యాపిటల్‌ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ముందుకొచ్చింది. రాష్ట్రంలో రూ.450 కోట్లతో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేస్తున్నట్టు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ప్రకటించింది. ఆ దేశంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందంతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కంపెనీ నిర్ణయం తీసుకుంది. 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. కంపెనీ ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ రేవంత్ సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిర వృద్ధి చెందుతోందనీ, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్ పార్క్ (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో నేలరాలుతున్న రైతులు

- ఏడాదిలో 402 మంది బలవన్మరణం
- ఇవన్నీ కాంగ్రెస్ సర్కారు హత్యలే
- అన్నం పెట్టే రైతుల ఉసురు తీస్తున్నరు?
- రేవంత్‌రెడ్డి సర్కారు మొద్దునిద్ర నటించడం దుర్మార్గం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రజాపాలనలో రైతుల మరణ మృదంగం మోగుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆదిలాబాద్ జిల్లాలో బ్యాంకు వేధింపులకు గిరిజన రైతు జాదవ్ దేవ్‌రావు ఆత్మహత్య ఘటన నుంచి తేరుకోకముందే.. అదే జిల్లాలో రుణభారంతో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని ఆదివారం ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, వరుసగా చోటుచేసుకుంటున్న రైతుల ఆత్మహత్యలే ఇందుకు నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే 402 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతుల పాలిట కాంగ్రెస్ పార్టీ శాపంగా మారిందని మండిపడ్డారు. ఎద్దు ఏడిచ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు పూర్తిగా మర్చిపోయినట్టున్నారని దుయ్యబట్టారు. రుణమాఫీ కాకపోవడంతో అన్నదాతలు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగిపోతున్నారని, ఉన్న భూములను కుదువపెట్టుకొని అప్పులు తెస్తున్నారని వాపోయారు. రుణమాఫీ కాలేదని ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలిపిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ యాక్ట్-30 పేరుతో జిల్లాలో నిరసనలు చేపట్టొద్దని ఆంక్షలు విధించి

మిగతా 8లో..

## రెండో దశ మెట్రో వినూత్నం

- మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్లకు వినూత్న మెట్రో మార్గాలు
- ఈ రెండింటితో ఎయిర్‌పోర్ట్ కారిడార్ అనుసంధానం
- సీఎం సూచన మేరకు జేబీఎస్‌ను ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌గా అభివృద్ధి చేస్తాం
- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి
- కంటోన్మెంట్ పరిసర ప్రాంతాల్లో ఎండీ క్షేత్రస్థాయి పరిశీలన




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2లో సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ముఖ్యంగా మేడ్చల్, శామీర్‌పేట్ దిశగా సాగే కారిడార్లు కొత్త రూపురేఖలు సంతరించుకోనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సారథ్యంలో సాంకేతిక నిపుణులు, అధికారులు హైదరాబాద్ ప్రజల సౌకర్యవంతమైన ప్రయాణానికి కొత్త మెట్రో మార్గాలను రూపొందించే కసరత్తును ప్రారంభించారు. ఫేజ్-2 పార్ట్ 'బీ'లో ప్యారడైజ్ - మేడ్చల్ (23కి.మీ), జేబీఎస్-శామీర్‌పేట్ (22కి.మీ) ప్రతిపాదిత కారిడార్ అలైన్‌మెంట్ల విషయంలో ఉన్న సాంకేతిక సవాళ్లను పరిష్కరించడానికి మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సీనియర్ ఇంజినీర్లు, సాంకేతిక సలహాదారులు ఆదివారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ రెండు కారిడార్ల ఏర్పాటులో ఇంజినీరింగ్ పరంగా ఎదురవుతున్న కొన్ని సంక్లిష్ట అంశాలను గుర్తించారు. బేగంపేట్ విమానాశ్రయ సరిహద్దు వెంబడి ప్యారడైజ్ నుంచి బోయినపల్లి వరకు రోడ్డు వంపు చాలా ఎక్కువగా ఉండటం, విమానాశ్రయ అధికారుల ఆంక్షల కారణంగా హెచ్ఎండీఏ తన ఎలివేటెడ్ మార్గాన్ని కొంత దూరం పాటు భూగర్భ మార్గంగా మార్చుకుంది.

మిగతా 8లో..

## పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

- పసుపుకు రూ.15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



2లో..

## తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం

మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నగరంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



2లో..

## డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిందే

- ఆర్థిక వ్యవస్థ గాడిన పడాలంటే అదొక్కటే మార్గం..
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నాయి
- 6 గ్యారెంటీలు అమలయ్యాకే రాహుల్ రాష్ట్రానికి రావాలి
- బీజేపీతోనే తెలంగాణలో ప్రజా పాలన సాధ్యం: కిషన్‌రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ గాడిన పడాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే ఉద్యమకారులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం పదేళ్లుగా నీతి, నిజాయితీ, జవాబుదారీతనంతో పనిచేస్తోందని వివరించారు. మోదీ దేశ ఆర్థిక వ్యవస్థను మోదీ గాడిలో పెట్టారని.. తెలంగాణలో కూడా ఆర్థిక వ్యవస్థ గాడిన పడాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస దోపిడీ నుంచి తెలంగాణను రక్షించుకునేందుకు బీజేపీకి మద్దతివ్వాలని కిషన్‌రెడ్డి కోరారు. ఖైరతాబాద్, హిమాయత్‌నగర్‌కు చెందిన వివిధ పార్టీల నేతలు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస అనవసర విషయాలపై పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ, అవినీతి, అక్రమాలకు ఆ రెండు పార్టీలే కారణమని అన్నారు. నాడు కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టితే.. నేడు రేవంత్ కూడా అదే పని చేస్తున్నారని మండిపడ్డారు. అవినీతి, కుంభకోణాల్లో ఇరుక్కుపోయిన బీఆర్ఎస్.. తన అస్తిత్వాన్ని నిలుపుకునేందుకు, కేసుల నుంచి బయటపడేందుకే పరిమితమైందని అన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రకటించిన రాహుల్‌గాంధీ.. వాటిని అమలు చేసిన తర్వాతే తెలంగాణలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంపై రాహుల్ గాంధీ విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 26 నుంచి వచ్చే ఏడాది జనవరి 26 వరకు భారత రాజ్యాంగ గౌరవ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
20-01-2025
2

## రాణాకలాన్ శివారులో పులిపిల్ల సంచారం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం రాణాకలాన్ రెవిన్యూ శివారులో బోధన్- నిజామాబాదు ప్రధానరహదారి సమీపంలో పులి పిల్ల సంచరిస్తోంది.పంట పొలాల్లోకి పనులకు వెళ్లిన బాపూనగర్ గ్రామానికి చెందిన కొందరు యువకులకు పులి పిల్ల కంటపడింది.స్పిన్నింగ్ మిల్ సమీపలో డాంబర్ ప్లాంట్ దగ్గర పులి పిల్ల కనిపించినట్లు యువకులు తెలిపారు.పులిపిల్లసంచార చిత్రాలను ఫోన్లో చిత్రీకరించి విషయాన్ని వెంటనే యువకులు అటవీ శాఖ అధికారులు సమాచార మిచ్చారు.ఆప్రాంతంలో పులిపిల్ల సంచరించడంతో పులిపిల్లతో పాటు తల్లి కూడా ఉంటుందని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.పులి పిల్ల జాడ కోసం అటవీ అధికారులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.


## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి..

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి చెందింది. ఈ ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్ లో చోటుచేసుకుంది. జగిత్యాలలోని బుడిగజం కాలనీకి చెందిన తూర్పాక తిరుపతమ్మ(40) అనే మహిళ రోడ్డు దాటుతుండగా నిజామాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన తిరుపతమ్మను వెంటనే స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో తరలించారు. అయితే, అప్పటికే తిరుపతమ్మ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్స ఉంది.

# తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం

### మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నగరంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





నిజామాబాద్ నగరంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా సుమారు 400 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోం దని రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ వెల్లడించారు. నగరంలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర డీజీపీ జితేందర్, కలెక్టర్ రాజీవ్ గాంధీతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. బాలికలు, మహిళలకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కేంద్రం గురించి విరివిగా ప్రచారం నిర్వహిస్తూ, మెరుగైన సేవలు అందించాలని, బాధి తులకు అండగా నిలుస్తూ వారిలో ఆత్మస్థైర్యం పెంపొందిం చాలని హితవు పలికారు. అనంతరం నిజామాబాద్ నగరంలో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ. 380 కోట్ల వ్యయంతో చేపడు తున్న పనులకు, వరద జలాలు నిలువకుండా చేపడుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. గోల్ హనుమాన్ వద్ద నిర్మించిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ ఆఫీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి జూపల్లి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.., నగర ప్రజలకు ఇది పండుగ వాతావరణం అని హర్షం వెలిబు చ్చారు. వచ్చే యాభై సంవత్సరాల వరకు కూడా పెరిగే జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీరు, పారిశు ధ్య సమస్య తలెత్తకుండా సుమారు 400 కోట్ల రూపాయల నిధులతో మంచి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చే పనులతో పాటు శానిటేషన్ దుస్థితిని దూరం చేసేలా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఏడాదిన్నర కాలంలో ఈ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టు ఏజెన్సీలను ఆదేశించారు. తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చేందుకే రూ. 217 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. ఇందులో కేంద్రం వాటా 33 శాతం కాగా, రాష్ట్ర ప్రభుత్వం 59.23 శాతం నిధులను వెచ్చిస్తోందని, 14వ ఆర్థిక సంఘం ద్వారా 14.97 శాతం నిధులు మంజూరవగా, స్థానిక నగర పాలక సంస్థ 10 శాతం నిధులు భరిస్తుందని వివరించారు. ఈ నిధులతో అలీసాగర్ వద్ద 25 ఎం.ఎల్.డీ సామర్థ్యంతో కూడిన స్టోరేజ్ ట్యాంకులు నిర్మిస్తున్నారని, ప్రతి రోజు 2.5 కోట్ల లీటర్ల నీటిని శుద్ధి చేసి నగర ప్రజలకు రక్షిత జలాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన ఫలితంగా ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6500 కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోందని ఆక్షేపించారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. రైతులకు లబ్ది చేకూర్చేందుకు 21 వేల కోట్ల రూపాయల పంట రుణాలను మాఫీ చేశామని, మరో 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. ఒక్క నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం 175 కోట్ల రూపాయలను వెచ్చించనున్నామని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు కూడా ప్రభుతం ఈ నెల 26 నుంచి శ్రీకారం చుడుతోందని అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు పలువురు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. కాగా, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని, యోగా, వ్యాయామానికి తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయిస్తూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మంత్రి జూపల్లి హితవు పలికారు. అనవసర ఆడంబరాలకు పోయి వేడుకల పేరుతో కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడని, నిష్ణాతులైన ఉపాధ్యాయు లు, నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిస్తూ డబ్బులను ఆదా చేసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, జోన్ ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఆహార కల్తీలపై చైతన్య సదస్సులను ముమ్మరం చేస్తాం

- సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి
- నిజామాబాద్ వినియోగదారుల డివిజన్ కమిటీల ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇందూర్ వినియోగ దారుల సంక్షేమ సమితి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సీసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి హాజరై నిజామా బాద్ ఉమ్మడి జిల్లాల డివిజన్ కార్యవర్గ సభ్యులను ప్రకటించారు. ఉ మ్మడి జిల్లా కార్యవర్గాన్ని విస్తృత పరిచే భాగంలో నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా రాజుల రామనాథం, ఆర్మూర్ డివిజ న్ అధ్యక్షులుగా పొడపల్లి అనిల్, బోధన్ డివిజన్ అధ్యక్షులుగా మారోజు సుధాకర్ చారిని నియమించి ప్రకటించారు. అనం తరం సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఆహార కల్తీపై చైతన్య సదస్సులను ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ లో ఆహార పదార్థాలను కొనవద్దని, తినవద్దని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ సెంటర్లు ఆహార కల్తీ జరగకుండా జాగ్రత్త వహిస్తూ ప్రజలకు సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పెండోట అనిల్, ఉపాధ్యక్షులు వి. ఎన్. వర్మ, రాజుల రామ నాథం, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఆర్గనైజర్ సెక్రెటరీ మహాదేవుని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గైని రత్నాకర్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపల్లి అనిల్, బోధన్ డివిజన్ అధ్యక్షుడు సుధాకర చారి, రూరల్ ఇన్చార్జి యాటకర్ల దేవేష్, గడప రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుపై నిజామాబాద్ విజయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో గల పాలిటెక్నిక్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పో టిలో బోధన్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుపై నిజామాబాద్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. బోధన్ జట్టు సమ్మయ్య నాయకత్వంలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన బోధన్ ఇరవై ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి మొత్తం128 పరుగులు చేసింది. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ 11.2 ఓవర్లలోనే 129 పరుగులు చేసి విజయాన్ని మూటగట్టుకుంది. న్యాయవాది సుజిత్ 64 పరుగులు చేసి అల్ రౌండర్ ప్రతిభ కనపరిచారు. నిజామాబాద్ బార్ క్రికెట్ జట్టు కెప్టెన్ జగన్మోహన్ గౌడ్ స్ఫూర్తి దాయకమైన ఆటను ప్రదర్శించిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బార్ ఉపాధ్యక్షుడు పెండెం రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్ రావు మాట్లాడుతూ నేటితో క్రికెట్ పోటీలు ముగిశాయని క్యారమ్స్, షెటిల్, చెస్, టెబుల్ టెన్నిస్ పోటీలు కొనసాగుతున్నాయని పోటీలలోని విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిలాకోర్టు ప్రాంగణంలో జరుగనున్న కార్యక్రమంలో జిల్లాజడ్జి సునీత కుంచాల, బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి అతిథులుగా పాల్గొని బహుమతులు అందజేయనున్నారని వారు తెలిపారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు జగన్ మోహన్ గౌడ్ కెప్టెన్ గా విహరించి గా జట్టులో యెర్రం విఘ్నేష్, డాన్పల్ సురేష్, సుజీత్, ఉదయ్ కృష్ణ, దీపక్, ఎన్ ఎస్ చౌదరి, హామీమ్, ప్రమోద్, వెంకటేశ్వర్, అయ్యుబ్, ప్రకాష్, కె. ఎస్. నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

- మేము పసుపు బోర్డు కోసం డిమాండ్ చేసినప్పుడు అరవింద్ రాజకీయాల్లోనే లేడు
- పసుపుకు రూ.15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలి
- దిగుమతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నియంత్రణ విధించాలి
- ఎంపీ అర్వింద్ గాలి మాటలు మానేసి పసుపుకు మద్దతు ధర సాధించాలి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పసుపు బోర్డు ఏర్పాటును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. అయితే, క్వింటాలు పసుపుకు రూ. 15 వేల కనీస మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు దిగుమతులపై నియంత్రణ విధించాలని సూచించారు. ఈ రెండు చేసినప్పుడే పసుపు బోర్డుకు సార్థకత ఏర్పాడుతుందని, అప్పుడే పసుపు రైతులకు సంపూర్ణ న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. తూతూమంత్రంగా పసుపు బోర్డును ఏర్పాటు చేయడం కాదని, అందుకు తగిన సౌకర్యాలు, పరిశోధన సమర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూ ర్చాలని సూచించారు. పసుపు బోర్డునే ఏర్పాటు చేయాలని తాము కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తాము పసుపు బోర్డుపై డిమాండ్ చేసినప్పుడు బీజేపీ ఎంపీ అర్వింద్ రాజకీయాల్లోకి కూడా లేదని విమర్శించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటించిన విధానంపై అభ్యంతరాలు న్నాయని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ కార్యక్రమంలా చేశారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించలేదని, ప్రొటొకాల్ ను పాటించలేదని, ఇది ప్రభుత్వ నియమనిబంధనలను విరుద్ధమని స్పష్టం చేశారు. కేవలం బీజేపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ కూర్చొని ప్రారంభించుకున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. 2014లోనే పసుపు బోర్డు కోసం మంత్రి నిర్మల సీతారామన్ కు లేఖ రాశాను పసుపు బోర్డును ఏర్పాటు చేయా లంటూ 2014లో తాను ఎంపీగా ఎన్నికైన నెల రోజుల్లోనే అప్పటి వాణిజ్య శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశానని గుర్తు చేశారు. పలువురు ముఖ్యమంత్రులను కలిసి పసుపు బోర్డు ఏర్పాటుకు మద్దతుగా లేఖలు సేకరించానన్నారు. ప్రధాన మంత్రిని నరేంద్ర మోదీని రెండు సార్లు కలిసి బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశానన్నారు. బోర్డు ఏర్పాటు మాత్ర మే కాకుండా కనీస మద్దతు ధరను ప్రకటించాలని, దిగుమ తులపై నియంత్రణ విధించాలని కూడా కేంద్రానికి అనేక సార్లు వినతులు అందిం చానన్నారు. ఇలా తాను గతంలో త్రిముఖ వ్యూహంతో అలుపెరగని పోరాటం చేశానని స్పష్టం చేశారు.

### పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపన ప్రోత్సాహానికి కృషి

పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తడి తెస్తూనే పసుపు ఆధారిత పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి కృషి చేశానని తెలిపారు. కేవలం బోర్డు రావడం మాత్రమే సరి పోదని, మద్దతు ధర ఉంటేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని చెప్పారు. ఇతర దేశాల నుంచి నాణ్యతలేని పసుపు దిగుమతి అవుతోందని, దాంతో రైతులు నష్టపోతున్నారని, కాబట్టి దిగుమతులను నియంత్రించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014లో 8 లక్షల క్వింటాళ్లు దిగుమతవుతే ఇప్పుడు రెట్టింపయ్యిందని చెప్పారు. ఏటేటా దిగుమతులు పెరుగుతున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

### గాలి మాటలు మానేసి పసుపుకు మద్దతు ధర సాధించాలి.. అరవింద్ కు కవిత సూచన..

రకరకాల మాటలతో రైతులను, ప్రజలను మభ్యపెట్టిన బీజేపీ ఎంపీ అర్వింద్ పై విరుచుకుపడ్డారు. గాలి మాటలు మాట్లాడడం మానేసి పసుపుకు మద్దతు ధర సాధించాలని ఎంపీ అర్వింద్ కు సూచించారు. స్పైసెస్ బోర్డును బెంజ్ కారులాంటిదని, పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని గతంలో అర్వింద్ అన్నారని, పసుపును అవహేళన చేసిన అర్వింద్ కు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. స్పైసెస్ బోర్డు బెంజ్ కారులాంటిది... పసుపు బోర్డు అంబాసిడర్ కారులాంటిదని అర్వింద్ అన్నారని తెలిపారు . ఒకవేళ బెంజ్ కారు ఉంటే అంబాసిడర్ కారు ఎందుకు ఇచ్చినట్లని ప్రశ్నించారు. ఎందుకు ఇంత వైరాధ్యంతో రకరకాల మాటలు చెబుతున్నారు..? ఎంపీ అర్వింద్ గాలి మాటలు మాట్లాడడం మానేయాలని మండిపడ్డారు.

### కేంద్రంపై ఒత్తిడి పోవడంతోనే ఫాస్ట్ బోర్డ్ కార్యాలయం ఏర్పాటు అయింది..

తాము కేంద్రంపై పదేపదే ఒత్తిడి చేయడం వల్లే గతంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం ఏర్పాటైందని, అది కూడా ఆయన గొప్పతనమని అర్వింద్ మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పసుపు ధర పెరుగుతుందని, కానీ అది తన ఘనత అని ఆయన చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ హయాంలోనే పసుపు పార్కు కోసం 42, ఎయిర్పోర్ట్ కోసం 800ల ఎకరాల స్థలం సేకరణ స్పైసెస్ పార్కు ఏర్పాటుకు వేల్పూర్ వద్ద గతంలో కేసీఆర్ 42 ఎకరాలు కేటాయించారని, ఆ పార్కులో పసుపు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జాక్రాన్ పల్లిలో విమానాశ్ర యానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, అక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్ ను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బాజిరెడ్డి జగన్మోహన్, నిజామాబాద్ నగర మేయర్ నీతు కిరణ్, మాజీ చైర్మన్ అలీమ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యవంతం చేయడంలో కమ్యూనిస్టులు ముఖ్యపాత్ర వహించాలి

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజలను చైతన్యవంతం చేయడంలో కమ్యూనిస్టు పార్టీలు ముఖ్య పాత్ర పోషించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు పిలుపునిచ్చారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లిలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ క్లాసులకు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వెంకన్న అధ్యక్షత వహించారు. జీవ పరిణామం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు క్లాసు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ అంశాలతో పాటు చరిత్ర, సైన్సు విషయాలను కూడా నేర్చుకోనే దృక్పథాన్ని కలిగిన వాళ్లు కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. మనువాద శక్తులు మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల్ని మతం పేరుతో విడదీస్తూ, పీడిస్తున్న ప్రస్తుత తరుణంలో, ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రగతిశీల శక్తులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. అందుకోసం రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. సైన్సు పట్ల, చరిత్ర పట్ల సమకాలీన రాజకీయాల పట్ల ప్రజల్ని చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు సాయన్న, మురళి, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, సీఎల్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పి వై ఎల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయిబాబా, మహేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు రాందాస్, లింగం, గంగాధర్, శకుంతల మోహన్, లలిత, నసీర్, సృజన్, మంజుల, శారద తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
20-01-2025


# జడ్పిటిసిగా లేదా ఎంపీపీగా హకీంకు చూడాలన్న ప్రజలు..!

**లక్షల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం..**

**నిత్యం పేద ప్రజల మధ్య ఆయన జీవితం..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాబోయే స్థానిక ఎలక్షన్లో ఎంపీటీసీ సర్పంచ్లకు అయ్యే ఖర్చులు భరించడానికి కూడా వెనుకంజ వేయని హకీం భాయ్ ఎన్నికల్లో నిలబడే నిరుపేద సామాన్య యువకులకు అండగా ఉండి ఖర్చు భరించడానికి కూడా వెనకాడకుండా ఉన్నారనేది చర్చ హకీం భాయ్ చేసే ఆర్థిక సహాయ సహకారాలకు పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు గుండెల్లో దేవుడిలాగా కొలుస్తున్న వైనం.. రాజకీయాల్లోకి వచ్చి మరింత సేవ ప్రజలకు అందించాలనే కాంక్ష ఆయనలో ఉందని ప్రజల టాక్.ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎవరి మీద ఆశపడకుండా, అనునిత్యం పేద మధ్యతరగతి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ 24 అవర్స్ ప్రజాసేవలో ఉంటున్నారు ఎం ఏ హకీం భాయ్ అని ప్రజల టాక్. ప్రజలు కష్టాల్లో ఉంటే బాధల్లో ఉంటే ఫోన్ వచ్చిన వెంటనే వారి ఇంటి ముందు వాలి వారికి ఏదో ఒక రకంగా ముఖ్యంగా ఆర్థిక సాయం అందించడంలో వెనకాడకుండా ముందడుగు వేస్తున్నారు అని ప్రజల చర్చ. పేద యువతి మ్యారేజ్ చేస్తే వారు బాధల్లో ఉంటే వారికి ఆర్థిక సహాయం ఎవరైనా ఆపదల ఉంటే వారికిఆర్థికసాయం,పుణ్యక్షేత్రాలకు వెళితే వారికి ఆర్థిక సాయం, క్రీడల్లో రాణించిన యువతి యువకులకు ఆర్థిక సహాయం, విద్య, వైద్యం, బడులు గుడులు మసీదులు చర్చిలు అన్ని కుల మతాలకు అతీతంగా అన్ని దేవాలయాలకు ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకునే బడులకు పేద విద్యార్థులకు ఆయన చేసే ఆర్థిక సాయం అందరికీ ఆదర్శమని ప్రజలు అనుకుంటున్నారు. బాన్సువాడ నియోజకవర్గం చరిత్రలో ఎవరు చేయని విధంగా ఆర్థిక సాయం చేస్తున్న హకీం భాయ్ సేవలు అద్భుతం అని ప్రజలు కొనియాడుతున్నారు. కొంతమంది ఎలక్షన్లు ఆరు నెలలు ,సంవత్సరం ఉందని అంటే బాన్స్వాడ నియోజకవర్గం లో వచ్చి ఆర్థిక సహాయ సహకారాలు సేవలు చేస్తున్నమని ఏదో ఒక పబ్లిసిటీ చేసి చివరికి కొంతమంది సూట్ కేసుల నిండా డబ్బులు తీసుకొని సిటీలకు వెళ్లిపోతారనేది ఒకటాకుండగా, ఓడిపోతే ఇటువైపు చూడరు అనేది బాన్సువాడ నియోజకవర్గంలో ఒక టాక్ ఉండగా, వాటన్నింటికీ ఎం ఏ హకీం భాయ్ బ్రేక్ వేశారు అని ప్రజల చర్చ, నేను ఎక్కడికి ప్రజలకు విడిచిపెట్టి వెళ్ళను పొతంగల్ మండలం జల్లపల్లి నా గ్రామం బోధన్ లో ఉంటున్నాను. ప్రజల మధ్య ఉంటాను. ఏ సిటీకి పోను ప్రజల కోసం పరితపిస్తాను మరింత సేవలు ప్రజలకు చేయాలనే రాజకీయంలో వస్తున్నట్లు ప్రజల ద్వారా చర్చ అనగా రాజకీయంలోకి వస్తే ప్రజలకు మరింత సేవలు అందుతాయి అనేది కొంతమంది మేధావులఅభిప్రాయంజరుగుతున్నట్టు చర్చలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో రాజకీయాన్ని వ్యాపారంగా మార్చుకొని పబ్బం కడుతున్న కొంతమందికి గుణపాఠం చెప్పారు ఎంఏ హకీం భాయ్ అని ప్రజల టాక్. అందుకే కాబోలు ప్రజలు ఆయనకు ఎంపీపీగా లేదా జడ్పిటిసిగా చివరికి కొన్ని రోజులకు ఎమ్మెల్యేగా పోటీ చేసిన గెలిపిస్తామని ప్రజలు చర్చలు చేసుకోవడం విశేషం. అనేక రూపంలో ఆర్థిక సాయం చేస్తున్న హకీం భాయ్ ఒక భగవంతుడిగా, ఒక అల్లాగా, ఒక ఏసుక్రీస్తు గా ముక్కోటి దేవతలు రూపంలో నిరుపేద ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రజలు బాధల్లో ఉన్న ప్రజలు అన్ని వర్గ ప్రజలకు ఆయన కనిపించడం విశేషం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. హకీం భాయ్ తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారు. స్వార్థ కుళ్ళు కుతంత్రాలు ప్రజలకు మోసం చేసే రాజకీయ నాయకుల గుండెల్లో గుణ పం గుచ్చేలా పిల్లికి బిచ్చం వెయ్యని రాజకీయ నాయకులకు ప్రజలకు సేవ చేస్తామని రాజకీయం లో వచ్చి ధోక చేసే రాజకీయ నాయకుల గుండెల్లో గుణపం గుచ్చేలా హకీమ్ భాయ్ చెయ్యటం నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయి అని ప్రజలు చర్చించుకోవడం విశేషం.. త్వరలో రాజకీయం లో అరిగేతం చేసి పదవులు చేపట్టాలని ఆ పదవుల్లో ఉంటే కచ్చితంగా గెలిపిస్తామని ప్రజలు విశ్వసిస్తున్నట్టు భరోసా ఇస్తున్నట్టు చర్చలు జరుగుతున్నాయి. జడ్పిటిసిగా నిలబడ్డ ఎంపీపీగా నిలబడ్డ కచ్చితంగా గెలిపించి తీరుతామని ప్రజలు అనుకోవడం విశేషం. లక్షల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ ప్రజలకు నేనున్నానంటూ కన్నీటి కష్టలు తీర్చే హకీం భాయ్ కచ్చితంగా రాజకీయంలో పదవులు అనుభవించాలని ప్రజలు కోరుకుంటున్నట్లు చర్చ వినిపిస్తుంది.

## 25న లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహాసభను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పోట్టిగిని శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు 59 కులాలకు సరైన న్యాయం దక్కాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మందకృష్ణ మాదిగ. ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా ఏకతాటి మీద నడిపించి న అణగారినవర్గాల ఆశాజ్యోతి అన్న మందకృష్ణ మాదిగ ఈనెల 25న కామారెడ్డిలో జరిగే లక్ష డ ప్పులు వెయ్యి గొంతులో సన్నాహా సదస్సును విజయవంతం చేయాలి వివిధ గ్రామాల నుండి ప్రతి ఒక్కరూ మన మాదిగ జాతిని గౌరవించి మందకృష్ణ మాదిగను గౌరవించి ప్రతి ఒక్కరు ఇంటి నుండి బయలుదేరేముందు డప్పును సంకన వేసుకొని 25వ తారీఖు నాడు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని అదేవిధంగా ఫిబ్రవరిలో జరిగే ఏడవ తారీఖు నాడు జరిగే భారీ బహిరంగ సభకు గ్రామాల్లో కుల పెద్దలతో మాట్లాడి ప్రతి ఇంటి నుండి ఒక డప్పు హైదరాబాద్ కు తరలించే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పని చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన మేము విజ్ఞప్తి చేస్తున్నాం జై భీమ్ జై మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పుట్టిగిని లక్ష్మణ్ ,జిల్లా ఉపాధ్యక్షులు నడి పోల్ల రామస్వామి ,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కవితను నిజామాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతంపై పలు అంశాల పట్ల చర్చించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల పట్ల క్షేత్రస్థాయిలో శక్తి వంచన లేకుండా పని చేసి విజయం సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్, నాయకులు రవీందర్ గౌడ్,ఉండి నాగేందర్ రెడ్డి,పరిగి సుమన్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఎన్నిక..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదులో గత సంవత్సరం క్రితం నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీని ఎడపల్లి గౌడ కులస్తులు ఆదివారం ఎన్నుకున్నారు.నూతన కమిటీ రెండు సంవత్సరాలు వరకు కొనసాగుతుందని గౌడ కులస్తులు తెలిపారు.నూతన కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా కే మల్లగౌడ్,అధ్యక్షులుగా ఎల్లగౌడ్, ఉపాధ్యక్షులుగా కే ప్రభాకర్ గౌడ్, ప్రహ్లాద్ గౌడ్, సెక్రెటరీగా అశోక్ గౌడ్, ప్రధానకార్యదర్శిగా ఆకుల నర్సాగౌడ్,సలహాదారులుగా నటరాజ్ గౌడ్,కళ్యాణ్ గౌడ్,శంకర్ గౌడ్, నాగగౌడ్, తదితరులను ఎన్నుకొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ 2005-2006 SSC బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ బ్యాచ్ విద్యార్థులు, బోధించిన ఉపాధ్యాయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్యన జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన విద్యార్థులు తమ చిన్ననాటి విద్యా దశ జ్ఞాపకాలు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఆటపాటలు ఆడి వారి ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయిలో రాణించినందుకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఒకరు స్పందిస్తూ చిన్ననాటి జ్ఞాపకాలు జీవితాంతం పదిలంగా ఉండే జ్ఞాపకాలను, విద్యాదశలో నేర్చుకున్న వివిధ నైపుణ్యాలు జీవితంలో పనికొచ్చే విధంగా ఉన్నాయని, ఈ అభివృద్ధి తమ ఉపాధ్యాయుల బోధన వల్ల జరిగిందని కృతజ్ఞత పూర్వకంగా ప్రస్తావించి మాట్లాడారు .

# ఆశయం కోసం పని చేసేవారే అసలైన విజేతలు

**వారసత్వంగా ఆస్తి స్థానంలో ఆశయాన్ని పంచండి**

**ఫలితం అనుభవాన్ని ఇవ్వాలే తప్ప దిగులును పెంచకూడదు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఆశయం కోసం నిరంతరం ప్రయత్నం చేయడమే విజేతల లక్షణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండల రావు అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఏది అసలైన విజయం అనే అంశంపై సెమినార్ లో పల్లా కొండలరావు మాట్లాడుతూ అనుకున్నది సాధించడమే విజయం అయితే చెడు అనుకుని సాధిస్తే నిరర్ధక విజయం అవుతుందన్నారు. ఫలితంతో సంబంధం లేకుండా నిరంతరం ప్రయత్నం చేయడం ఆశయం ఉన్నవారికి మాత్రమే సాధ్యం అవుతుందని చెప్పారు. పని చేస్తే ఏదో ఒక ఫలితం వస్తుందన్నారు. ఫలితం అనుభవాన్ని ఇవ్వాలే తప్ప దిగులును పెంచకూడదన్నారు. గెలిస్తే మరో గెలుపు కోసం, ఓడితే తిరిగి గెలవడం కోసం పని చేయాలని తెలిపారు. ఆశకు గమ్యం ఉంటే ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుందన్నారు. వారసులకు ఆస్తి కంటే ఆశ యాన్ని వారసత్వంగా పంచాలన్నారు. ఆశయం కోసం పని చేసేవారికి గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించే శక్తి వస్తుందన్నారు. ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థను సాధించే ఆశయం కోసం పని చేసే శక్తులు ఐక్యంగా పని చేస్తే అసలైన విజయం గురించి తెలుసుకోవడంతోపాటు ప్రతి రోజూ ఆనందంగా జీవించడం సాధ్యం అవుతుందని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి కుక్కల కోటేశ్వరరావు వివరించారు. సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, జొన్నలగడ్డ సునీత, బంధం శ్రీనివాసరావు, బోయినపల్లి కొండలరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, గుగులోతు రామకృష్ణ, గురవయ్య, బోయినపల్లి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీర భద్ర స్వామి విగ్రహం వద్ద మాంసపు వ్యర్థాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణ శివారులోని వీర భద్ర స్వామి విగ్రహం వద్ద మాంసపు వ్యర్థాలు వేయడం వలన భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాండు తర్ప బాబా గార్డెన్ బైపాస్ రహదారి ప్రక్కన గల వీరభద్ర స్వామి విగ్రహం వద్ద వేస్తున్న వ్యర్థాల వలన కొందరు ఆందోళన చెందుతున్నారు. కొందరు వ్యాపారులు మాంసపు వ్యర్థాలు పారవేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వ్యర్థాల వలన వెలువడుతున్న దుర్వాసన వలన వీరభద్ర స్వామి విగ్రహం వద్దకు పూజాకార్యక్రమాల కొరకు వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## 21న లెనిన్ శతవర్థంతి ముగింపు సభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న హైదరాబాదులో జరిగే లెనిన్ శతవర్ధంతి ముగింపు సభ పోస్టర్లను పార్టీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న మాట్లాడుతూ 2024 జనవరి 21 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదన్నారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంపాటు 2024 జనవరి 21 నుంచి 2025 జనవరి 21 వరకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలనీ, రచనలను అధ్యయనం చేయాలనీ, సభలు, సమావేశాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా చివరగా 2025 జనవరి 21 లెనిన్ వర్ధంతి రోజున హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో (ఎస్వీకే) ఒక రోజంతా లెనిన్ రచనల మీద ప్రసంగాలు చేయించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులనూ, మేధావులను, మార్క్సిస్టులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం. సుధాకర్, డివిజన్ సహాయ కార్యదర్శి సాయన్న, జిల్లా నాయకులు మురళి, డివిజన్ నాయకులు లింగం, కర్క గణేష్, సాయిబాబా, మహేష్, నారాయణ, రాందాస్, శకుంతల, గంగాధర్, మోహన్, లలిత, లింగం, నసీర్, సృజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ మహిళ మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






రోడ్డు ప్రక్కన నిలబడ్డ మహిళను అతి వేగంగా వెళుతున్న కారు ఢీకొట్టగా ఆమహిళ అక్కడిక్కడే మృతి చెందిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకొంది.. నిజామాబాద్ కు చెందిన రజిని (45)అనే మహిళ ఎడపల్లిలో ఓ వేడుకకు వచ్చి తిరిగి వెళుతుండగా ఎడపల్లిలో రిక్వెస్ట్ స్టాప్ దగ్గర బస్ కోసం నిలబడింది.అప్పుడే బోధన్ నుండి నిజామాబాద్ వైపు వేగంగా వెళుతున్న ఏపీ29సిబి 9599 నెంబరు గల కారు డీకొట్టడంతో ఆమహిళ ఎగిరిపడి తలకు తీవ్ర గాయలై అక్కడిక్కక్కడే మృతి చెందింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**యువజన కాంగ్రెస్ నాయకులు: ఉమ్మినేని రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ల విషయంలో ఎవరూ అపోహపడకండి.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారో లెక్క చెప్పండి.. జనవరి 26 నుండి నాలుగు పథకాలు (రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) ప్రజా ప్రభుత్వం అందిస్తుంది.ఇది నిరంతర ప్రక్రియ.. కులగణన జాబితాలో ఉన్నా లేకున్నా అర్హత ఉన్న వాళ్లకు రేషన్ కార్డులు.. ప్రజాపాలన, గ్రామ సభల్లో పెట్టుకున్న దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని.. పరిమితి లేకుండా అర్హులకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల పథకాలు ప్రజా ప్రభుత్వం ద్వారా ఇవ్వబోతున్నామని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## చలో కలెక్టరేట్ విజవంతం చేయండి సీఐటీయూ పిలుపు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జే. రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 21 నాడు 10 కిలోమీటర్లు పాదయాత్రతో కలెక్టర్ ఆఫీస్ వరకు ఉంటుంది. 22 మండలాల్లో ఉన్న ఆశ వర్కర్ లందరూ రావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఫిక్స్డ్ వేతనం 18000 ఇవ్వాలి ,ఉద్యోగ భద్రత కల్పించాలి, పీఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యాలు, పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వ డిమాండ్ చేశారు. ప్రెస్ మీట్లో ఆశ వర్కర్స్ బాన్సువాడ నాయకురాలు లావణ్య, రజిత, పద్మ ,వరలక్ష్మి, సక్కుబాయి, తదితరులు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
20-01-2025


# టిప్పర్‌కు రూ.10 వేలు కొట్టు.. ఇసుక దోపిడికి పాల్పడండి..!

**బంపర్ ఆఫర్ ఇస్తున్న పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఒక సామాన్యుడు తన ఇంటి కోసం ఒక ట్రాక్టర్ ఇసుక మంజీరా నది నుంచి తీసుకువస్తే అది పెద్ద నేరంగా పోలీసులు భావించి ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ లో పెట్టి నెలల తరబడి ఇబ్బందులకు గురి చేస్తున్నాం పోలీస్ శాఖ... మంజీరా నదిలో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు భారీ టిప్పర్లతో అక్రమ ఇసుక దందా కొనసాగుతుంటే ఇసుక పట్టుకునే హక్కు మాకు లేదు.. రోడ్డుమీద కువస్తేనే పట్టుకుంటాం అంటున్నారు. 100 డయల్పోలీసులు.. టిప్పర్‌కు రూ.10 వేలు కొట్టు... ఇసుక దోపిడి చేసుకోండిఅంటూ బంపర్ ఆఫర్ ఇస్తున్నారు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ. మంజీరా నదిలో పగలంతా రహస్య ప్రాంతాల్లో ఇసుక డంపు చేసి అర్ధరాత్రి నుంచి తెల్లవారి నాలుగు గంటల వరకు భారీ టిప్పర్లతో 50 నుంచి 60 టన్నుల ఇసుకను మహారాష్ట్ర, కర్ణాటక, హైదరాబాద్ కు తరలిస్తూ లక్షలు అర్థిస్తున్నారు. ఒక్క టిప్పర్ ధర బీదర్లో రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు పలుకుతుంది. ఇలా ఒటి పెట్టుబడు లేకుండా సులువుగా డబ్బు సంపాదించుకునే అక్రమ ఇసుక దందాపై అధికార పార్టీ నాయకులు, ఇసుకమాఫియా దృష్టి పెట్టారు. పోలీస్ బాస్ కు రూ.10వేలు, రెవెన్యూ శాఖకు రూ.10వేల ఆపై ఉన్న అధికారికి రూ.20వేలు ఒకటి రోజు చెల్లిస్తే పోలీసులు దగ్గరుండి ఇసుక టిప్పర్లతో సరిహద్దులను దాటిస్తున్నారు. ఇదంతా రాజకీయ నాయకుల అండదండలతో పెద్ద ఎత్తున మంజీరా నదిలో అక్రమ ఇసుక దందా కొన్ని నెలల నుంచి కొనసాగుతుంది. అధికారులకు డబ్బులు ముడుపులు ఇచ్చాం... ఇంకా మా టిప్పర్లు పట్టేది ఎవరు అంటూ దర్జాగా ఇసుక దందా కొనసాగుతుంది. ఒకవైపు మైనింగ్ అధికారులు, మరోవైపు పోలీసు, రెవెన్యూ, యంత్రాంగం పనిలో ఉన్న ఏమి చేయలేని నిస్సాయ స్థితిలో ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.




# ఆరు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..

**అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేస్తాం..**

**కోటగిరి ఎస్సై సందీప్ హెచ్చరిక....**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని పలువు మండలాలలో కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా పై బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్ పోతంగల్, కోటగిరి మండలాల్లో అక్రమంగా కొనసాగుతున్న అక్రమ ఇసుక దందా అరికట్టడానికి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కొంతమంది ఇసుక దొంగలు రాత్రి వేళలో పోలీసుల, రెవెన శాఖల కళ్ళు కప్పి అక్రమసిక దందకం పాల్పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కోటగిరి ఎస్సై సందీప్ ఆదివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.అక్రమంగాతరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకున్నట్లు కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతి లేకుండా మంజీర నది నుంచి ఇసుక తరలిస్తున్న సుంకిని గ్రామానికి చెందిన నాలుగు, కొడిచెర్ల గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసు కున్నామని పేర్కొన్నారు. ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# సామాజిక కార్యకర్తకు ఆపదలో రూ.5000ల ఆర్థిక సాయం

**అందించిన ఏ. ఎస్. ఆర్. బాన్సువాడ ఫౌండేషన్ ప్రతినిధులు..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికిచెందినసామాజిక కార్యకర్త సద పవన్ గత రెండు రోజుల క్రితం ఆకస్మిక మరణం చెందడం వల్ల ఆయన కుటుంబాన్ని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ తోపాటు ఏ ఎస్ ఆర్ సభ్యులు పరామర్శించి 5000 ఆర్థికసహాయం అంద చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ సదా పవన్ సమాజానికి తన వంతు ఏదైనా సహాయం చేయాలనే తపన ఆయనలో కనిపించేది, అందుకుగాను అనేక సేవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించేవాడు, ఆయన మరణం మా అందరికీ ఎంతో బాధను మిగిల్చిందన్నారు. వారి కుటుంబానికి ఏఎస్ఆర్ ఫౌండేషన్ తరఫున ప్రగాఢసానుభూతినితెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి, ఉపాధ్యక్షులుకల్లూరిరాజారాం,సభ్యులుపర్వయ్య,సంగుగోవర్ధన్,శ్రీనివాస్,అఫ్రోజ్, షాదుల్,బేగరి సాయిలు ,తదితరులు, పాల్గొన్నారు.

# పాత బాన్సువాడ హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసామహొత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పాత బాన్సువాడ హనుమాన్ మందిర్ ఆలయ ప్రాంగణంలో శనివారం రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం మహొత్సవం చేపట్టారు. శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి బాన్సువాడ మండల అధ్యక్షుడు, ఆలయ కమిటీ కోశాధికారి, గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. మహిళలు, యువతి, యువకులు, హనుమాన్ భక్తులు, అందరూ భారీ సంఖ్యలో హాజరై హను మాన్ చాలీసా మహొత్సవంలో భాగస్వాములై హనుమంతుని కృపకు పాత్రులవుతున్నారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ భక్తులు ప్రతి శనివారం ఏడు గంటల నుండి 8 గంటల వరకు ఒక్క గంట పాటు భగవంతుని కొరకుసమయాన్నికేటాయించాలని ఆయన కోరారు. మానవుని సకల రోగ నివారణకు హనుమాన్ చాలీసా పారాయణం ఒకటే ఏకైక ఆయుధమని ఆయనపేర్కొన్నారు. అందరు తప్పకుండా తమ తమ ఇళ్లల్లో ఉదయం మూడుసార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని ,అలాచేస్తేసకలబాధలు తొలగిపోతాయని తెలిపారు.ఒకసారి హనుమాన్ చాలీసా పటిస్తే, సుందరకాండ పారాయణం చేసినంత పుణ్యం లభిస్తుందని తెలిపారు. అందరూ కలిసి సామూహికంగా హనుమాన్ ఆలయంలో హనుమాన్ చాలీసా పటిస్తే, రెట్టింపు పుణ్యం కలుగుతుందని, దీనిని భక్తులందరూసద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిఅంబిలిపూర్ రాజు గురు స్వామి తో పాటు మహిళలు, యువతీ,యువకులు, హనుమాన్భక్తులుపుట్టిసాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# ముదిరాజ్ కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**మాజీ సర్పంచ్ తునికి వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూరులో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ కళ్యాణ మండప నిర్మాణానికి మాజీ సర్పంచ్ తునికి వేణు రూ.5 లక్షలు విరాళాన్ని సంఘ అధ్యక్షుడు బండిరాములకు ఆదివారం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు న్యాయవాదులు గజ్జల బిక్షపతి, నంద రమేష్, పసుల రమేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు ఉన్నారు.

# బీర్కూర్ లో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**విజేతగా కోడిచిర.. రన్నరప్‌గా బీర్కూర్..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో సంక్రాంతి సెలవుల్లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఈనెల పది నుంచి ప్రారంభమైన ఈ టోర్నమెంట్ 19 తో ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకులు మియాపురం శశికాంత్ మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల్లో ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహ కులు ప్రవీణ్, నాగరాజు, రాము సంతోష్ లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారని వివరించారు. విన్నర్ కొడిచిర జట్టుకు తనవంతుగా క్యాష్ ప్రైస్ 12,116తో పాటు ట్రోఫీ, రన్నరప్ బీర్కూర్ కు ప్రశాంత్ యాదవ్ రూ. 8,116 ట్రోఫీని అందజేశారు. సుమారు పది రోజులపాటు కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్ అందర్నీ ఆకట్టుకుంది. సంక్రాంతి సెలవుల్లో నిర్వాహకులు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల పలువురు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నాగరాజు, రాము, సంతోష్ లతో పాటు క్రీడాకారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19 టీ20 ప్రపంచ కప్.. భారత్ ఘన విజయం




మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో భారత్ బోణీ కొట్టింది. కౌలాలంపూర్ వేదికగా జరిగిన తన తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. విండీస్ పై తొమ్మిది వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన విండీస్..13.2 ఓవర్లకు 44 పరుగులకే ఆలౌటైంది. అసబి క్యాలెండర్ (12), కెనికా కాసర్ (15) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగతావారు ఘోరంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో పరుణికా సిసోదియా 3 వికెట్లు, జోషిత 2 వికెట్లు, ఆయుషి శుక్లా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం 45 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 4.2 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి సునాయసంగా విజయాన్ని అందుకుంది.

# ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకరపల్లి మండల 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - శంకరపల్లి



శంకరపల్లి మండలం ముదిరాజ్ సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ శ్రీ కిచ్చన్నపల్లి నారాయణ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు, నీలం మధు ముదిరాజ్, మెదక్ ఎంపీ కంటెస్టెడ్, వాటికి శ్రీహరి ముదిరాజ్, ఎమ్మెల్యే మక్తల్ అందే బాబు ముదిరాజ్, ఎమ్మెల్యే కంటెస్టెడ్ షాద్నగర్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్‌చే 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడమైనది. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం శంకర్పల్లి మండల అధ్యక్షులు తలారి మైసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్ ముదిరాజ్, కార్యవర్గం రాములు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ , జంగయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, తిరుపతి ముదిరాజ్, వెంకట్రామ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, సుధీర్ ముదిరాజ్ , సుధాకర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్,తలారి యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగించకపోతే ఆందోళన చేస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని కెనాల్ బౌండరీ ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓ మయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ మయ్య మాట్లాడుతూ కెనాల్బౌండ్రీలను ఆక్రమించడంతో రైతాంగానికి ఇబ్బందులుఎదురవుతున్నాయన్నారు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆనంద్, టిఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు నవీన్, బిజెపి నాయకులు రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు పోచీరం, తదితరులు, పాల్గొన్నారు.



# మాస్టర్ ప్లాన్ వెంటనే రద్దు చేయాలి

- అడ్లూర్ ఎల్లారెడ్డిలో సమావేశమైన ఎనిమిది గ్రామాల ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్ రైతు బాధితులు
- హామీలు కాదు అమలు చేయాలని డిమాండ్
- పచ్చని పంట పొలాల్లో చిచ్చు పెడితే చూస్తూ ఊరుకోం
- రైతు శ్రీకాంత్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్షతో కదం తొక్కిన రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి మాస్టర్ ప్లాన్ జీవోను వెంటనే రద్దు చేయాలని రైతు కార్యచరణ కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆదివారం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో బాధిత రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ ను తీసుకు వస్తే నేటి ప్రభుత్వం ఎన్నికల ముందు రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఏడాదిన్నర గడుస్తున్న మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్, గ్రీన్ జోన్లను ఎత్తివేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో ముందు మాస్టారు ఉద్యమాన్ని ముందుండి నడిపిన రమణారెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని.. మాస్టర్ ప్లాన్ రద్దు అయితే జీవో కాపీని రైతులకు అందజేయాలన్నారు. మాటల ద్వారా ఇచ్చే హామీలు కాదని జీవో రద్దుచేసి రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలి అన్నారు. రైతులపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రాబోయే మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో రైతుల సత్తాను చాటి చూపిస్తామన్నారు. పచ్చని పంటల్లో చిచ్చుపడితే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్ జీవోను తక్షణమే రద్దుచేసి రైతులను రైతుగా బతకనివ్వాలన్నారు. 1195 ఎకరాల్లో ఇండస్ట్రియల్ జోన్ ను ఏర్పాటు చేసి అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ఏనాడు మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. మాస్టర్ ప్లాన్ పై మూడు పార్టీలు తమ ద్వంద వైఖరిని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మాస్టర్ ప్లాన్ రద్దు చేస్తూ జీవో ఇవ్వాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ఘట్కేసర్ లో రోడ్డు ప్రమాదం.. 35 మందికి గాయాలు



ఘట్కేసర్: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్కేసర్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. వరంగల్ జాతీయ రహదారిపై డిసిఎం బ్రేక్ లు ఫెయిల్ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో 35 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఉప్పునూతల గ్రామానికి చెందిన 35 మంది యాదగిరి గుట్టకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది,.

TIMES OF VARTHA (20-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/20/2025 6:33 AM Page 5



## ఆదిలాబాద్‌లో రోడ్డు ప్రమాదం



### 47 మంది భక్తులకు గాయాలు

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. మాలేపూర్ ఘాట్‌లో యాత్రికులతో వెళ్తున్న వాహనం బోల్తాపడడంతో 47 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామానికి చెందిన 60 మంది ఆదివాసీలు జంగుబాయి ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# ఖబడ్దార్.. తాత మధు నువ్వెంత నీ రాజకీయ అనుభవం ఎంత..

- నిన్న మొన్న విదేశాల్లో ఉన్న నువ్వెక్కడ..
- అనునిత్యం మధిర నియోజకవర్గ ప్రజల సేవా కార్యక్రమాల్లో ఉన్న నందినమ్మ ఎక్కడ
- మల్లు నందిని విక్రమార్కనీ విమర్శించే స్థాయా నీదా?
- నందిని విక్రమార్కపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం
- తాత మధుపై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న మల్లు నందిని విక్రమార్క పై అసత్య ఆరోపణలు చేస్తే సహించమని బోనకల్ మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్కే బడే పేర్కొన్నారు. శుక్రువారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జి తాతా మధు,నందిని విక్రమార్కపై చేసిన ఆరోపణలో నిజం లేదని ఆయన అన్నారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మధు మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు.ప్రభుత్వ అధికార కార్యక్రమంలో నందిన విక్రమార్క పాల్గొన్నారాని తాత మధు చేసిన వ్యాఖ్యల్లో నిజం లేదని స్పష్టం చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు. భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బిఆర్ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదన్నారు. 3000 కోట్లతో మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న భట్టి విక్రమార్క ప్రతిష్టను దెబ్బతీయటానికి ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని తాత మధు మాట్లాడేటప్పుడు నీ స్థాయి తెలుసుకుని మాట్లాడాలని మరోసారి మల్లు నందిని విక్రమార్కపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్ కుమార్ భార్య అకాల మృతి..

### నివాళులు అర్పించిన రాష్ట్ర క్యాబినెట్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ సతీమణి శ్రీమతి రోజా అనారోగ్యానికి గురై హైదరాబాదులోని యశోద కార్పెట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతదేహానికి హైదరాబాద్ నుండి భువనగిరిలోని ప్రమోద్ కుమార్ గృహానికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు ప్రమోద్ కుమార్ గృహానికి చేరుకుని నివాళ్ళులు అర్పించారు. ఆదివారం ఉదయం ఆమె అంత్యక్రియలకు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, బాల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ సభ్యులు తంగళ్ళపల్లి రవి కుమార్, యువ నాయకులు ఇలియాస్ మహమ్మద్, టిపిసిసి ఎస్సీ సెల్ విభాగం కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, రాష్ట్ర బిజెపి నాయకు గూడూరు నారాయణరెడ్డి, పూత్నాక్ రోజా పార్థీవ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమెకు భగవంతుడు స్వర్గ ప్రాప్తి కల్పించారు అంటూ ప్రార్ధించారు.భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతన శెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి, కమిషనర్ రామానుజన్ రెడ్డి తో పాటు 35 వార్డుల కౌన్సిలర్లు, టిపిసిసి నాయకులు, స్థానిక నాయకులు అభిమానులు భారీ స్థాయిలో అంతక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.

## బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

### చేబ్రోలు వెంకటేశ్వర్లు , రమా



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బిఆర్ఎస్ నేత తాత మధు మాట్లాడుతూ నందిని విక్రమార్క మధిరలో రాజ్యాంగేతర శక్తిగా మారారంటూ పూర్తి నిరాధారమైనటువంటి వ్యాఖ్యలు చేసినారు. ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా మల్లు నందిని విక్రమార్క లి ఎటువంటి ప్రభుత్వ కార్యకలాపాలలో నైనా పాల్గొని షాడో ఎమ్మెల్యేగా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిరూపించడానికి మీరు సిద్ధంగా ఉంటే రండి.ప్రజా సమస్యలపై మాట్లాడటం చేతకాక ప్రజా సమస్య దొరకక నందిని విక్రమార్క ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు.ఇది మీ దిగజారుడుతనానికి నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా తన భర్త ఉన్నప్పుడు వారి కుటుంబ రక్షణ బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అది తెలియక సోయితప్పి మతి భ్రమించి నట్టు మాట్లాడుతున్నారు. బిఆర్ఎస్ నాయకులారా....మీ స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. నందిని విక్రమార్క పై చేసిన మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే విజ్ఞులైన ప్రజలు మీకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం చెప్తారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు హేమూన్, అవునూరి సత్యనారాయణ, శ్రీపాటి నాగరాజు, భూక్య గోవిందు, తాళ్లూరి రాంబాబు, చేబ్రోలు రాజేష్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు బోసిపోగు కృప తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎత్తరి రమేష్..

### డివిజన్ లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తా... అధ్యక్షులు ఎత్తరి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



భారతీయ జనతా పార్టీ అల్విన్ కాలనీ డివిజన్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సీనియర్ నేత ఎత్తరి రమేష్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పటేల్ కుంట పార్క్ ఎదురుగా ఉన్న బిజెపి కార్యాలయంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో ఎత్తరి రమేష్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని, డివిజన్ లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందర్నీ కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు. తనకు కీలకమైన అధ్యక్ష పదవి ఇచ్చినందుకు అధిష్టానానికి, సహకరించిన నాయకులకు ఈ సందర్భంగా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, డాక్టర్ కొరదాల నరేష్, నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు, కేశవరావు, మణిభూషణ్, స్రవంతి, నర్సింగ్ యాదవ్, దుర్గాప్రసాద్, శ్రీహరియాదవ్, అరుణ్, నవీన్ గౌడ్, వంశీరెడ్డి, నర్సింగ్, లలితరెడ్డి, సురేష్, చాంద్, అనూష, తదితరులు పాల్గొన్నారు...

# సాగుకు యోగ్యం కానీ భూములను క్షుణ్ణంగా గుర్తించాలి

- యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు విస్తృత పర్యటనలు
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం
- ఆకస్మిక తనిఖీలతో హడలెత్తుతున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఆదివారం పోచంపల్లి మండలంలోని దేశముఖ్ గ్రామం, చౌటుప్పల్‌లోని డి నాగారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ, నారాయణపూర్ మండలంలోని కొత్లాపురం గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వివిధ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను నిశితంగా పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా నిర్దేశిత గడువులోగా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నెంబర్లో రైతులకు సంబదించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి తదితర విషయాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వారు అందింస్తున్న సర్వే నెంబర్‌లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ భూముల వివరాల నమోదు వివరాలను కలెక్టర్ స్వయంగా చూసి పలు సూచనలు చేశారు. రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు.. దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది అన్నారు.గ్రామ సభలో, వార్డు లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని కూడ పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు. పేదవాని సొంత ఇంటి కల నిజం చేయడం కోసం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామసభల ద్వారా ఈ నాలుగు పథకాల ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధిచేకురే విధంగా పారదర్శకంగా ఈ సర్వే చేపట్టినట్టు తెలిపారు.అదే విధంగా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం


### మీ పది సంవత్సరాల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డ్ అయిన ఇచ్చారా : హరీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రైతులు, రేషన్ కార్డుల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు నీకెక్కడది. మీ పది సంవత్సరల పరిపాలనలో ఒక్క రేషన్ కార్డ్ అయిన ఇచ్చారా హరీష్ రావు. ఇందిరమ్మ ప్రభుత్వం అర్హుడైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ ఇస్తామన్నారు అయిన సిగ్గు లేకుండా నోటికి ఏది వస్తే అది మాట్లుడుతున్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రైతులు, ఉద్యోగాల భర్తీ విషయంలో హరీష్ రావు కి, కేటీర్ కి, ఈ బిఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లుతున్నామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు...

## సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో నిందుతుడు అరెస్ట్..



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో నిందుతుడు అరెస్ట్ అయ్యాడు. ఘటన జరిగినప్పటి నుంచి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన ముంబయి పోలీసులు.. శనివారం అర్ధరాత్రి థానేలో అరెస్ట్ చేశారు. నిందితుడు వెయిటర్ విజయ్ దాస్‌గా పోలీసులు గుర్తించారు. ఇటీవల సైఫ్ నివాసంలోకి చొరబడిన విజయ్.. ఆయనపై కత్తితో దాడి చేశాడు. దీంతో సైఫ్ అలీఖాన్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రికి తరలించారు. వెన్నుముకలో కత్తిపోటు దిగడంతో వైద్యులు సర్జరీ చేసి ప్రాణపాయం తప్పించదని వెల్లడించిన సంగతి తెలిసిందే.

# అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందాలి

- ఉమ్మడి జిల్లా సమన్వయ సమావేశంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి
- పాత పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని స్పష్టీకరణ
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పేద, బడుగు, బలహీనవర్గాలకు బాసటగా నిలువాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా అంకిత భావంతో కృషి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి ఆదివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ తదితులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలతో మేలు చేకూరేలా చూడాలి..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో పై నాలుగు పథకాలను అమలు చేయడానికి జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ లక్ష్యాలు, ప్రాధామ్యాలను ఇంచార్జ్ మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా మేలు చేకూరేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. అర్హత కలిగిన ఏ ఒక్కరు కూడా మిన హాయించబడకూడదని, అదే సమయంలో అనర్హులకు లబ్ధిదా రుల జాబితాలో చోటు దక్కకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎలాంటి విమర్శలు, తప్పిదాలకు తావులేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు, సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే వాటిని సవరించుకోవాలని సూచించారు. ఇప్పటికే అమలులో ఉన్న పాత సంక్షేమ పథకాలను యధాతథంగా కొనసాగిస్తామని, ఏ ఒక్క పథకాన్ని కూడా ప్రభుత్వం ఎత్తివేయబోదని మంత్రి స్పష్టం చేశారు.

### 26 నుంచి అదనంగా మరో నాలుగు పథకాలు..

పాత పథకాలకు అదనంగా మరో నాలుగు కొత్త పథకాలను ఈ నెల 26 నుంచి అమలు చేయనుందని వెల్లడించారు. తమకు సంక్షేమ పథకాలు రాలేదని ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా ప్రయోజనం చేకూరేలా చూస్తామని, ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని భరోసా కల్పించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలు నిరంతర ప్రక్రియగా అమలు చేస్తామని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హులైన వారు ఆయా పథకాల కోసం దరఖాస్తులు అందించవచ్చని సూచించారు.

### గత ప్రభుత్వంలో రూ.24 వేల కోట్ల ప్రజాధనం వృధా అయ్యింది..

గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం కింద సాగులో లేని భూములకు కూడా ఆర్థిక సాయం అందించడం వల్ల సుమారు రూ.24 వేల కోట్ల ప్రజాధనం వృధా అయ్యిందనే విమర్శలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజల కష్టార్జితంతో కూడిన ప్రతి పైసా సద్వినియోగం కావాలనే ఉ ద్దేశ్యంతో తమ ప్రభుత్వం సాగుకు యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుంచి మినహాయిస్తూ సాగులో ఉన్న భూములకు సంబంధించిన ప్రతి రైతుకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందించాలని సంకల్పించిందన్నారు.

### రెండు విడుతలా 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం..

అంతేకాకుండా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలలో 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అప్పులపై ప్రతీ నెల రూ.6500 కోట్ల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల ప్రభుత్వ ఖజానా తీవ్ర ఆర్థిక సంక్షోభం కూరుకుపోయి ఉన్నప్పటికీ పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. రెండు లక్షల లోపు పంట రుణాల మాఫీ కింద రైతులకు 21 వేల కోట్ల రూపాయల మాఫీని వర్తింపజేశామని మంత్రి వివరించారు. కాగా, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైతే ఆయా పథకాల నిబంధనలు సడలించాలని ఎమ్మెల్సీ కవితతో పాటు ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమన్వయ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఐడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు వి. విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తో పాటు ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పచ్చదనంతో దర్శనమిస్తున్న వరి పొలాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈదృశ్యం చూడడానికి రెండు కళ్లు సరిపోవడం లేదు కదూ..! ఇంతటి పచ్చదనం చూసి ఎక్కడో ఉందని అనుకునేరు.. మన నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలం అలీసాగర్ ఉద్యానవనం సమీపంలోని పంటపొలాలు.యాసంగిలో రైతులు వరిసాగు చేయగా పైరు పచ్చదనంతో కళకళలాడుతోంది. పచ్చని పొలం గట్లతో ప్రకృతి అందాలు అందంగా కనిపిస్తున్నాయి. కనుచూపు మేర పచ్చని పైరు కనువిందు చేస్తోంది.ఈ అందాలను చూసి ప్రకృతి ప్రేమికులు పరవశించిపోతున్నారు. ఈదృశ్యాన్ని అలీసాగర్ హరిత హొటల్ నుంచి చూస్తే చేలు భూమాతకు పచ్చని చీర కట్టినట్టుగా ఉండడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు కొద్ది సేపు ఆగి పచ్చదనాన్ని ఆస్వాదిస్తున్నారు. కొందరు ప్రకృతి ప్రేమికులు సెల్ఫీలు దిగుతూ ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు.

## బ్రహ్మోత్సవాలకు నేడు వేలంపాట...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్స వాలను ఫిబ్రవరి నుండి 5వ తేదీనుండి13వరకు కొనసాగనున్నాయని ఆలయ ఈవో వేణు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.వచ్చేనెల 5 నుంచి ప్రారంభం కానున్న ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేయనున్న భక్తుల కొరకు లడ్డు ప్రసాదం, కొబ్బరికాయల విక్రయానికి వాహన పార్కింగ్ కు సంబంధించి ఈరోజు వేలం పాట ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు ఈవేలంలో పాల్గొనాలని కోరారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దాం..


### - తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దామని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల ముఖ్య కార్యకర్తల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న రైతు సమస్యలపై నల్గొండలో కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు.కెసిఆర్ పాలనలో రైతులకు 24 గంటల విద్యుత్ ని ఇచ్చి పంట పొలాలకు పుష్కలంగా నీరందించామన్నారు.రైతులకు ఉచిత విద్యుత్,గ్రామాల అభివృద్ధి,ప్రాజెక్ట్ ల నిర్మాణం, మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ పనులతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిందని 6 గ్యారంటీ లైన 13 గారెంటీలు పథకాలను పూర్తిగా అమలుకు నోచుకోలేదన్నారు.రైతులకు రైతు భరోసా నోచుకోలేదని,రెండు లక్షల రుణమాఫీని అందరికీ అందజేయలేదని రుణమాఫీని ప్రతి ఒక్కరికి అందించాలన్నారు.రైతు బోనస్ పథకం పేరుకే పరిమితమైందని ఇంకా అమలుకు నోచుకోక రైతులకు ఎదురుచూపే మిగిలిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్,మాజీ జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీ నర్సయ్య యాదవ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య,పోట్టపాక సైదులు,సోమిరెడ్డి శేఖర్ రెడ్డి, వెంకన్న,గ్రామశాఖ అధ్యక్షులు పొన్న హరిప్రసాద్,కోటమర్తి మల్లయ్య,పెద్ది శ్రీనివాస్,నర్సింగ వెంకన్న,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అధ్యక్షులు పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

-



టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి శనివారం అనారోగ్యానికి గురై మరణించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడుతుల నగేష్, ఇతర పట్టణ నాయకులుతదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం వారందరు భువనగిరి స్మశాన వాటిక వరకు చేపట్టిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## జిఎచ్ఎంసి పారిశుధ్య కార్మికుల పని తీరును పరిశీలించిన కార్పొరేటర్

### పారిశుధ్య కార్మికులు తమ విధులను బాధ్యతగా నిర్వహించి, డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచాలి.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న జి.ఎచ్.ఎం.సి పారిశుధ్య కార్మికుల రోజువారీ హాజరు పట్టిని, వారు నిర్వహిస్తున్న విధులను ఎస్.ఎఫ్.ఏ మల్లేష్ తో మాట్లాడి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో మొత్తం ముప్పై మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని, వారిలో ఐదు గురు వారంతారపు సెలవు, ఏడు గురు గైహాజరు మరో ఇద్దరు లాంగ్ లీవ్ లో ఉన్నారని అన్నారు. మిగిలిన పదహారు మంది విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పారిశుధ్య కార్మికులు తమ విధులను బాధ్యతగా నిర్వహించి, డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజలు కూడా తమవంతు బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వారానికి ఒకసారైనా తనిఖీచేసుకుని మీ ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. చెత్తను వీధుల్లోనూ కాలువలోను చెరువుల్లోనూ వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు.

## రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం గట్టిగా కృషి చేయాలి

### నూతనంగా నియమించబడిన మేడ్చల్ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ ని అభినందించిన ఇంచార్జి బండి రమేష్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నూతనంగా నియమించబడిన మేడ్చల్ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ, జిల్లా కమిటీ, కూకట్ పల్లి నియోజకవర్గం మహిళా కమిటీ బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు ఆదివారం రోజున బాలనగర్ పార్టీ కార్యాలయం లో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండిరమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి రమేష్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియచేసారు. పార్టీ అభివృద్ధి కోసం రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపు కోసం గట్టిగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని నిరూపించుకున్న కూకట్ పల్లి ఆర్టీసీ డిపో కార్మికులు...

### ప్రయాణికుడు పోగొట్టుకున్న మొబైల్ ను అంద జెసిన డ్రైవర్ రాజ్ కుమార్, కండక్టర్ సరిత...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




టీజీఎస్ ఆర్టీసీ కూకట్ పల్లి డిపో కార్మికులు మరోసారి తమ నిజాయితీ ని నిరూపించుకు న్నారు. బస్సులో ప్రయాణికుడు మర్చి పోయిన మొబైల్ ను తిరిగి అప్పగించిన డ్రైవర్, కండక్టర్, బస్ నంబర్ 180 రూట్ నెంబర్ 19 ఎంపీ,మెహిదీపట్నం కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ రూట్ బస్సు, ప్రయాణికుడు మెహదీపట్నం లో బస్సు ఎక్కి, మాసబ్ ట్యాంకులో బస్సుదిగి వెళ్ళిపోయాడు. ఈ క్రమంలో ప్రయాణికుడు బస్సు లో మొబైల్ మర్చిపోయాడు. డ్రైవర్ రాజ్ కుమార్, కండక్టర్ సరిత లు ప్రయాణికుడు పోగొట్టుకున్న మొబైల్ ని జాగ్రత్త పరచారు. ఆ మొబైల్ ని డిపో ఎస్టిఐ మల్లేశం చేతుల మీదుగా ఆ మొబైల్ ని పోగొట్టుకున్న ప్రయాణికునికి అందజేయడం జరిగింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 20-01-2025


## బోల్డ్ కన్ననగా అలరిస్తున్న ఏస్




'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి లీడ్ రోల్ నటిస్తున్న 'ఏస్' స్పెషల్ గ్లింప్స్ విడుదలైంది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లు, రాజ్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. కరణ్ భగత్ రౌత్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, జస్టిన్ ప్రభాకరన్ పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో 'ఏస్' గ్రేట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇచ్చింది. 7సిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్ టీజర్ విడుదలైన వెంటనే సంచలనం సృష్టించింది, మిలియన్ల వ్యూస్ సంపాదించి రికార్డులు సృష్టించింది. ఇప్పుడు విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా, టీం ఈ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ గ్లింప్స్‌లో విజయ్ సేతుపతి 'బోల్డ్ కన్నన్'గా సాంప్రదాయ తమిళ దుస్తులు ధరించి, మలేషియాలోని విమానాశ్రయంలో డైనమిక్ గా నడుస్తూ, హై-ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో పాల్గొంటూ, ఫెస్టివల్‌లో డ్యాన్స్ చేస్తూ కనిపించడం అలరించింది.

## 900 సిక్సర్ల క్లబ్ లో పోలార్డ్..



హైదరాబాద్: వెస్టిండీస్ మాజీ క్రికెటర్ కీరన్ పొలార్డ్ మరో క్రికెట్ మైలురాయిని సాధించాడు. టీ20 క్రికెట్ హిస్టరీలో 900 సిక్సర్లు బాదిన రెండవ ఆటగాడిగా నిలిచాడు. ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు ఆడుతున్న పొలార్డ్ డెసెర్ట్ వైపర్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో చెలరేగి ఆడాడు. 23 బంతులు ఎదుర్కొని 36 పరుగులు సాధించాడు. ఇందులో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. ఈ మూడు సిక్సర్లతో కలుపుకొని టీ20 క్రికెట్‌లో అతడి సిక్సర్ల సంఖ్య 900 దాటింది. దుబాయ్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో లూకీ ఫెర్గూసన్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి 900వ సిక్సర్‌ను సాధించాడు

# 'వీరమల్లు మాట చెప్తే వినాలి'..

పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు రిలీజ్ చేశారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. 'వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్‌లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం, వాటి నుండి వచ్చే జ్ఞానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. ఈ చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. మార్చి 28న విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన ఈ పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో 'మాట వినాలి', తమిళంలో 'కెక్కనుం గురువే', మలయాళంలో 'కేల్క్కనం గురువే', కన్నడలో 'మాతు కేలయ్యా', హిందీలో 'బాత్ నిరాలి'గా విడుదల చేశారు.



కీరవాణి అద్భుతమైన స్వరకల్పనకు తెలుగులో పెంచల్ దాస్, తమిళంలో పి.ఎ. విజరు, మలయాళంలో మంకొంబు గోపాలకృష్ణన్, కన్నడలో ఆజాద్ వరదరాజ్, హిందీలో అబ్బాస్ టైరేవాలా సాహిత్యం అందించారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర విజయవంతం...!

- భారీగా తరలి వచ్చిన 33 జిల్లాల ఉద్యమకారులు
- ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు..
- ఉద్యమకారుల ఫోరమ్ పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణ్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లాలోని అనంతరం దేవాలయం నుండి కోర్టు వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వరకు ముప్పై మూడు జిల్లాలోని 1000 మందితో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర విజయవంతం.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పార్లమెంట్ కన్వీనర్ ధరంసోత్ నారాయణ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా ఉద్యమ కారుల ఫోరం గౌరవ సలహాదారులు శంతన్ రామరాజు,కమ్మ గానీ కృష్ణ మూర్తి,గుంజ హనుమంతు,సిరి పురం వీరన్న,చిత్తారి సోమన్న,రాం నాయక్, ఇనుగుర్తి సుధాకర్,భూక్యా రమేష్,రాములు నాయక్,హాజరయ్యారు. అనంతరం నారాయణ్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు బిఆర్ఎస్ హయాంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.గత బిఆర్ఎస్ సర్కార్ ఉద్యమ ద్రోహులను అందలమెక్కించి ఉద్యమకారులను పాతాళానికి నెట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమకారులను గుర్తించి గౌరవించిందన్నారు.ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి ఉద్యమకారునికి 250గజాల ఇంటి జాగాతో పాటు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదని తెలిపారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీగా ఉద్యమకారులకు న్యాయం చేసిన పార్టీగా చరిత్రపుటల్లో కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు.ఈ జూన్ రెండు నాటికి ప్రభుత్వ హామీని నిలబెట్టుకుంటుందని ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో ఉద్యమరులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ప్రభుత్వ హామీలను త్వరగా అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ కళాకారులకు,రచయితలకు ఇచ్చినట్లుగా మా ఉద్యమ కరులకు కూడా సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర 33 జిల్లాల అధ్యక్షులు పొతి రెడ్డి జ్యోతి,సురేందర్, రజనీకాంత్,యం డి.అక్బర్, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### బాల్య మిత్రుల కలయిక ఆనంద దాయకం..

### 37 వసంతాలలో నాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్న వేల...



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

విద్యార్థులుగా 1987 - 88 వ సంవత్సరంలో ZPSS చిన్న గూడూరు హైస్కూల్ నందు పదవ తరగతి పూర్తి చేసుకున్న వందరం నేడు ZPSS చిన్న గూడూరు హైస్కూల్ ఆవరణంలో 37వ వసంతాల వేడుక ను ఘనంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి నాటి గురువులు చంద్రమౌళి, యాదగిరి, సారంగపాణి లను పూలాభిషేకంతో స్వాగతం పలికి, సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి సత్కరించి, గురువులకు సన్మానం చేశాము. ఈ కార్యక్రమంలో ముందుగా నాడు చదువు చెప్పిన గురువులు, పూర్వ విద్యార్థులు అమరులను స్మరించుకుని రెండు నిమిషాలు మౌనం పాటించాం... ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని వారి యొక్క అనుభవాలను, ఒకరి కొకరుగా చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు... నాటి గురువులైన యాదగిరి, చంద్రమౌళి, సారంగపాణి లను ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు... నాటి విద్యార్థులు దర్మసోత్ వెంకన్న, గాడిపెల్లి శ్రీహరి, నెహ్రూ, జంపాల చక్రధర్, జెట్టి వెంకన్న, డొనికెని వెంకన్న, శ్రీలత, పొన్నం రమేష్, నర్సయ్య, దేశగాని రమేష్, కోనం రమేష్, వీర నారాయణ, శ్రీదేవి, కృష్ణవేణి, నాగరాణి, వరలక్ష్మి, యాదగిరి, కాంతారావు, కిస్టు, మంగిలాల్ లు పాల్గొని, అందరూ కలిసి డ్యాన్సులు చేశారు... ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కొమురె వెంకన్న బృందం వారిచే పాడిన పాటలు మిమిక్రీ, ఆటా పాటలతో అందర్నీ ఉత్తేజ పరచారు... జబర్దస్త్ రాజమౌళి, బండ వెంకన్న, భరత్, జిన్నా, సురేష్, ప్రవీణ్ లతో పాటు మహిళా కళాకారులు పాల్గొన్నారు..



## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిది



రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో , సీఈఓ పురుషోత్తం ,ఆర్ డి ఓ,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు, లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించా లని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డిఓలు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిహెచ్ఓ మరియన్న, డిస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుడి తల్లికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

వర్ధన్నపేట,19జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



యువజన కాంగ్రెస్ నాయకుడి తల్లిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మండలంలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యకాంతం తల్లి కుల్ల అరుణకు ఇటీవల క్రిడ్నీ ఆపరేషన్ అవ్వగా ఆదివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు, యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కే.ఆర్. దిలీప్ రాజ్ లు బాధితురాలి నివాసానికి చేరుకొని ఆమెను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాను ప్రసాద్, బొక్కల గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండీ వలిభాష, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముళ్ల భాస్కర్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలను విజయవంతం చేయాలి

**మహా శివరాత్రి సందర్భంగా భారతీయ నాటక కళాసమితి ఆధ్వర్యంలో నాటిక పోటీలు**



**వర్ధన్నపేట,19జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
భారతీయ నాటక కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను విజయవంతం చేయాలని కళా సమితి అధ్యక్షులు మహమ్మద్ అప్సర్ కోరారు. ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక సమితి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుల సమీక్షా సమావేశంలో కళా సమితి అధ్యక్షులు మహమ్మద్ అప్సర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించబోయే నాటిక పోటీలను విజయవంతం చేయడానికి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా కార్యవర్గ సభ్యులు హాజరై పలు సూచనలు, సలహాలు నాటకాలకు సంబంధించి కార్యక్రమాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మెట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తుమ్మల యాకయ్య, ప్రధాన కార్యదర్శి ఈగ సాంబయ్య, పెద్దూరి సంజీవరావు, కార్యవర్గ సభ్యులు యుగంధర్, సుధీర్, రాజు, శ్రీధర్, సతీష్ తదితరులున్నారు.

## మణిపూర్‌లో ఆరని మంటలు

ఏడాదిన్నరగా సంక్షోభంలో కూరుకుపోయి అల్లాడుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి హింసాకాండ ప్రజ్వరిల్లింది. కుకీ, మెయితీ మిలిటెంట్లు ఒకరిపై ఒకరు పాశవికమైన దాడులకు దిగుతూ, రాష్ట్రాన్ని రావణకాష్టంలా మారుస్తున్నారు. ఇటీవల సిఆర్‌పిఎఫ్ జవాన్లతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది కుకీలు మరణించడంతో తాజాగా అల్లర్లు భగ్గుమన్నాయి. గ్రామ వలంటీర్లుగా పనిచేస్తున్న కుకీలను సిఆర్‌పిఎఫ్ జవాన్లు పట్టుకుని కాల్చి చంపారని కుకీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెయితీ మిలిటెంట్లు కుకీ వర్గానికి చెందిన ముగ్గురు పిల్లల తల్లిని కాలివేళ్లకు మేకులు కొట్టి, సామూహికంగా మానభంగం చేసి చంపడంతో కుకీలు రగిలిపోయారు. శరణార్థి శిబిరంలో రక్షణ పొందుతున్న మెయితీ వర్గానికి చెందిన ఆరుగురు సభ్యుల కుటుంబాన్ని ఎత్తుకువెళ్ళి, వారిలో ఓ వృద్ధురాలినీ, ఓ పసివాణ్నీ అత్యంత దారుణంగా మట్టుబెట్టారు. రెండేళ్ల ఆ పసివాడి చేతులు, తల నరికి బరాక్ నదిలో మొండాన్ని పడవేశారంటే జాతుల మధ్య వైరం ఎంతటి పతాక స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. మణిపూర్‌లో పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయని, అల్లర్లను అణచివేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జబ్బలు చరుచుకోవడం రాజకీయ ప్రయోజనాలను ఆశించే తప్ప వాస్తవంలో పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని తాజా పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. మణిపూర్‌లో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందనీ, ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతోందని గతంలోనే సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గత ఏడాది మే నెలలో ప్రారంభమైన అల్లర్లలో ఇంతవరకూ 200 మంది బలి కాగా, సుమారు 60 వేల మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో అత్యధికులు ఇల్లూవాకిలీ వదిలి దూరప్రాంతాలకు తరలిపోగా, మిగిలినవారు ఇప్పటికీ శరణార్థి శిబిరాలలోనే మగ్గుతున్నారు. వారికి కూడా రక్షణ లేదన్న విషయం తాజా దాడులతో వెల్లడైంది. మణిపూర్ రాష్ట్రం యావత్తు మెయితీ, కుకీ వర్గాలుగా చీలిపోయిన నేపథ్యంలో సామాన్యుడి జీవనం దుర్భరంగా మారింది. అనేక జిల్లాలలో ఇప్పటికీ కర్ఫ్యూ కొనసాగుతోంది. ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. పిల్లలు బడులకు, ఉద్యోగస్థులు కార్యాలయాలకూ దూరమై, పడరాని పాట్లు పడుతున్నారు. బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న మణిపూర్ వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన రాష్ట్రం. ఇక్కడ శాంతిభద్రతలు దెబ్బతింటే అది జాతీయ భద్రతకే ముప్పు తెచ్చే ప్రమాదం ఉంటుంది. రాష్ట్రంలోని బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పరిస్థితులను అదుపులోకి తేవడంలో విఫలమైందనడానికి గత ఏడాదిన్నరగా జరుగుతున్న అల్లర్లు, మారణహోమమే నిదర్శనం. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న మైతేయి వర్గానికి చెందిన బీరేన్ సింగ్ స్వయంగా కుకీల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండటమే ఆశ్చర్యకరం. బీరేన్ వైఫల్యాన్ని గమనించిన సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్య పక్షం నేషనల్ పీపుల్స్ పార్టీ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించడంతో రాజకీయ సంక్షోభం ముదురుపాకాన పడింది. కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు కూడా రాజీనామా బాటలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మంత్రులు, ఎంఎల్‌ఎలు రాజీనామా చేయాలంటూ సామాజిక, స్వచ్ఛంద సంస్థలు ఉద్యమాలు చేస్తున్నాయి. మణిపూర్‌లో అల్లర్లు చెలరేగినప్పుడల్లా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకోవడమే తప్ప నిర్మాణాత్మక చర్యలు చేపట్టలేకపోతున్న కేంద్ర హోంశాఖ అల్లర్లను అదుపు చేయడానికి, శాంతి భద్రతలను నెలకొల్పడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. ఈ ఏడాదిన్నరలో ప్రధానమంత్రి ఒక్కసారి కూడా మణిపూర్ రాష్ట్రంలో పర్యటించి, బాధితులకు సాంత్వన కలిగించే చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో కుకీ తెగకు చెందిన నాయకులు సుప్రీంకోర్టు గడపతొక్కారు. బీరేన్ వివక్షాపూరిత విధానాలపై సర్వోన్నత న్యాయస్థానమే సిట్‌ను ఏర్పాటు చేయాలని వారు చేసిన విన్నపం సమంజసమైనదే. ప్రభుత్వాలు చేతులు ముడుచుకు కూర్చున్నప్పుడు న్యాయస్థానాల వైపు బాధితులు చూడటంలో తప్పేముంది? కేంద్ర పోలీసు బలగాలు, సైనిక దళాలను నియుక్తం చేసినంతమాత్రాన గాడితప్పిన రాష్ట్రం చక్కబడుతుందని ఆశించడం సరికాదు. హత్యాకాండకు పాల్పడుతున్న కుకీ, మెయితీ తెగలకు చెందిన నాయకులను ఒకచోట కూర్చోబెట్టి చర్చల ప్రక్రియ ప్రారంభిస్తే మాత్రమే ప్రయోజనం ఉంటుంది. దీనికి నడుం బిగించవలసింది కేంద్ర ప్రభుత్వమే.

## ప్రజాపాలనలో నేలరాలుతున్న రైతులు

మొదటి పేజీ తరువాయి)..



ప్రశ్నించే గొంతులను అణగదొక్కారని నిప్పులు చెరిగారు.

### కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తూనే ఉంటం

'రుణమాఫీ అని మభ్యపెట్టి.. 500 బోనస్ అని మోసం చేసి.. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ దురవస్థ ఏర్పడింది. రైతు సోదరులారా.. దయచేసి ఆత్మహత్యలు చేసుకోకండి. మరణం పరిష్కారం కాదు. మీకు అండగా బీఆర్ఎస్ ఉన్నది. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టినట్టుగా అందరికీ రుణమాఫీ, రైతుభరోసా, అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీలు అమలు చేసేదాకా ఈ సర్కార్‌ను నిలదీస్తూనే ఉంటం' అని హరీశ్ హెచ్చరించారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- ఛలో మానుకోట సభకు తరలిన వర్ధన్నపేట తెలంగాణ ఉద్యమకారులు
- టఫ్ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్



**వర్ధన్నపేట,19జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ కోరారు. ఆదివారం మానుకోటలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రతో పాటు అమరవీరుల స్థూపం దగ్గర జరిగిన సభకు వర్ధన్నపేట పట్టణం నుండి ఉద్యమకారులు రెండు వాహనాలలో తరలి వెళ్లినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్క ఉద్యమకారుడు ఉద్యమకారులతో కలిసి సంఘటితంగా ఏర్పడి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కలిసి పోరాడాలని, అదేవిధంగా పార్టీలకతీతంగా ఎవరైతే ముందుండి నడిపిస్తారో వారి వెంట ప్రతి ఒక్కరు నడిచే విధంగా ముందుకు రావాలని చెప్పి ఉద్యమకారులను కోరడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ నేత్రుత్వంలో ఏర్పడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు బొజ్జ ప్రభాకర్, వన్నాల శ్రీనివాస్, తుమ్మల రవీందర్, కన్నం కుమారస్వామి, ఆరెల్లి నాగార్జున, విలాసారపు వెంకట్, గోధుమల విక్రమ్, నందిపాక భాస్కర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం



**వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట,19జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:**
పల్లెల్లో నివసించే ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలంలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామంలో ఎస్ఎల్ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో సుమారు రూ.2 లక్షల రూపాయల వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, యువజన కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు పాటిస్తూ పే బాక్ టు సొసైటీ అనే నినాదంతో కంపెనీ ఎస్ఎల్ఐటీ, అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వారు కంపెనీ ఎంప్లాయ్ అందరు ఒక గొప్ప ఆలోచన తో పల్లెలో ఉండే ప్రజలకు సచ్ఛమైన మంచి నీరు అందించాలనే సదుద్దేశంతో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు అందరికి అభినందించి అలాగే గ్రామంలో ఉన్న చిన్నచిన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు. అనంతరం కంపెనీ యాజమాన్యం వారిని ఎంప్లాయ్ లను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించారు. తదనంతరం కంపెనీ యాజమాన్యం వారు ఎంప్లాయిస్ అందరూ కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. వాటర్ ప్లాంట్ దాతలుగా శివకవి సంతోష్ మమత, శివకవి లింగమ్మ చంద్రయ్య, సందీప్ ప్రత్యూష, సద్దుల రాఘవేందర్ శ్రీలత, కొంతల వంశీ వరప్రసాద్ రెడ్డి, వెలుకుర్తి నవీన్, ఒంటెల సన్నీ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, రిషికేశ్ రెడ్డి, అక్కల హంసిక, గొల్ల మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ చోటు, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మండల మహిళ అధ్యక్షురాలు కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్,.వర్ధన్నపేట కౌన్సిలర్ సమ్మెట సుధీర్, టెంపుల్ డైరెక్టర్ బండ సరిత, మడత శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆకులపెల్లి కుమార్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ అక్బర్, కాంటెస్టెడ్ ఎంపీటీసీ రాములు, గుంటి కుమారస్వామి, మైదం బుచ్చిమల్లు, మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్, అకులపెల్లి చేరాలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండీ వలిపాషా, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ పథకాలకు సీఎం మొదటి ప్రాధాన్యత..

**సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ**




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రైతు సంక్షేమ పథకాలకే సీఎం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసింది మీ పాలనలోనే కదా అని సూటిగా ప్రశ్నించారు. ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తున్న రైతు కుటుంబాలను పోలీసులతో తరిమి కొట్టించిన కేటీఆర్ నేడు అదే రైతు కుటుంబాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అదే రైతుల కోసం కేటీఆర్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని కోట నీలిమ ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో ఏనాడు ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించని కేటీఆర్, రైతులకు మేలు చేస్తున్న కాంగ్రెస్‌ను చూసి ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. నేటి రైతు ఆత్మహత్యలు మాజీ సీఎం కెసిఆర్ దుష్ట పాలన ఫలితమే అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపాలనలో రైతు పంట రుణాల మాఫీ కోసం రూ. 21,000 కోట్లు , వారి సంక్షేమం కోసం రూ. 54,000 కోట్లు కేటాయించిందని డా. కోట నీలిమ వివరించారు. బీఆర్ఎస్ రైతుల పట్ల వారి బాధ్యతారాహిత్యం తేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుల జీవితాలను మెరుగుపరచడం, నిస్వార్థ సేవ చేయడం మాత్రమే మా లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు. ఇది రైతులకు మంచి రోజులు తీసుకువచ్చే కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనం అని డాక్టర్ కోట నీలిమ తెలియజేశారు.

## రెండో దశ మెట్రో వినూత్నం

మొదటి పేజీ తరువాయి)..

ఈ అలైన్‌మెంట్‌ను బేగంపేట విమానాశ్రయం(తాడ్‌బండ్-బోయినపల్లి వైపు) రన్‌వే కింద దాదాపు 600 మీటర్ల దూరం భూగర్భ సొరంగం ద్వారా తీసుకువెళ్తుంది. హెచ్ఎండీఏ మార్గానికి అనుసంధానంగా రెండు స్థాయిలపైన ఉండే డబుల్ ఎలివేటెడ్ మెట్రో మార్గాన్ని ఈ భూగర్భ సొరంగంలోకి దింపి, మళ్లీ రెండు స్థాయిల ఎలివేటేడ్ మార్గంగా పైకి తీసుకురావడం అనేది ఇంజినీరింగ్ పరంగా అనేక సమస్యల్ని సృష్టిస్తుంది. ఈ సమస్యలను విశ్లేషించి అనువైన మార్గానికి ప్రణాళికలు సిద్ధం చేయడానికి మెట్రో అధికారులు నడుం బిగించారు. అలాగే, ముఖ్యమంత్రి సూచించిన ప్రకారం మేడ్చల్, శామీర్‌పేట్ కారిడార్‌ల ప్రారంభం స్థానాన్ని జేబీఎస్ వద్ద ఏకీకృతం చేయడం, ఇక్కడ ప్రపంచ స్థాయిలో ఒక హబ్‌ని ఏర్పాటు చేయడం, ఈ కారిడార్లు కొంత దూరం వెళ్లిన తర్వాత వాటిని విడదీసి, రెండు మెట్రో కారిడార్లుగా రూపొందించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని తమ క్షేత్ర పర్యటనను మెట్రో ఎండీ కొనసాగించారు. తన బృందంతో కలిసి కంటోన్మెంట్ ప్రాంతంలోని అనేక ప్రత్యామ్నాయ రోడ్లపై పూర్తిగా నడిచి, సాధ్యమైనంత ఉత్తమమైన మెట్రో రైలు అలైన్‌మెంట్ ఏర్పాటుకు పరిశీలనలు జరిపారు.

### రెండు మెట్రో కారిడార్లను కలపడమే బెటర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్టుగా జేబీఎస్ వద్ద ప్రారంభంలో రెండు మెట్రో కారిడార్‌లను కలపడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. దీనివల్ల బేగంపేట్ విమానాశ్రయం దిగువన సొరంగం ద్వారా మెట్రో అలైన్‌మెంట్‌ను తీసుకెళ్లాల్సిన పరిస్థితిని నివారించి, బోయినపల్లి రోడ్ (సరోజినీ పుల్లారెడ్డి బంగ్లా పక్కన) చివరన ఉన్న జాతీయ రహదారి జంక్షన్ వద్ద అలైన్‌మెంట్‌ను అనుసంధానించవచ్చని, అక్కడ నుంచి ఇప్పటికే విస్తరించిన జాతీయ రహదారి సర్వీస్ లేన్‌పై మెట్రో స్తంభాలను, వయాడక్టును జాతీయ రహదారుల సంస్థ నిర్మిస్తున్న ఫ్లైఓవర్లకు అంతరాయం కలగకుండా నిర్మించవచ్చన్నారు. దాంతో మేడ్చల్-జేబీఎస్-ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట-విమానాశ్రయ లింక్ కూడా ఏర్పడుతుందని, దాదాపు 60 కిలోమీటర్ల సుదీర్ఘ మెట్రో కారిడార్ ఏర్పాటు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. జేబీఎస్-శామీర్‌పేట్ మెట్రో అలైన్‌మెంట్ విషయానికొస్తే, సికింద్రాబాద్ క్లబ్ సమీపంలో ఉన్న ప్రస్తుత మొదటి మెట్రో పిల్లర్ నుంచి డబుల్ ఎలివేటెడ్ స్ట్రక్చర్‌గా కరీంనగర్ హైవేపై హెచ్ఎండీఏ నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్‌పై నేరుగా పొడిగించవచ్చని ఆయన వివరించారు.

### సులువుగా భూముల సమీకరణ..

సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి వచ్చే వారితోపాటు సికింద్రాబాద్, నగరంలోని ఉత్తర ప్రాంతాల నివాసితుల రాకపోకలు, ఇతర అవసరాలను తీర్చడానికి జేబీఎస్‌ను ఒక ప్రపంచ స్థాయి మెట్రో హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళికలు రూపొందిస్తామని మెట్రో ఎండీ తెలిపారు. ఇందుకోసం జేబీఎస్ పరిసరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి, రక్షణశాఖకు చెందిన సుమారు 30 ఎకరాల భూమిని సమీకరించవచ్చని వెల్లడించారు. ఈ క్షేత్ర పర్యటనలో హెచ్ఏఎంఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.ఆనంద్ మోహన్, జనరల్ మేనేజర్లు బి.ఎన్. రాజేశ్వర్, ఎం.విష్ణు వర్ధన్ రెడ్డి, ఎ. బాలకృష్ణ, డిప్యూటీ సీఈ(రైల్వేస్) జె.ఎన్.గుప్తా, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066